# ఎదురింట్లో కుర్రాడు

ముచ్చటగా వ ాడోసారి చందమామ లాంటి తన ముఖాన్ని అద్దంలో తనివితీరా చూసుకుని హేండ్‌బ్యాగ్ తీసుకుని బయల్దేరి ది సత్య.

''ఎక్కడికే ఈవేళ ప్పుడు వెడుతున్నావ్ దీపాలు పెట్టే వేళ'' అని అడగబ ్ను కూతురు ఏం కష్టమంటుందో నని ఊరుకుంది కమ లమ్మ.

''ఇదిగో అమ్మా... క ఫ్రెండింటికి వెడుతు న్నాను. వచ్చేసరికి తొమి ది దాటవచ్చు. నా గురించి అనవసరంగా స్కషన్ పెట్టుకోవద్దు. ఆయన గారికి చెప్పు ఆలోచిం బిపి పెంచుకోవద్దని'' ి రాగ్గా ఆ నాలుగు ముక్కలు ప్పేసి బయటపడింది సత్య.


అలవాటైన పెద్ద కూతురు ుకు కమలమ్మ ఒక్కసారి పెద్దగా నిట్టూర్చి ''ఏమిటో దీని రాత. సినవాడు చూసినట్టే పోతున్నాడు బిప వరకు చదివించాం. కుందనపు మ్మలా వుంటుంది. అయినా ఏ లాభం? కట్నదాహంతో చచ్చిపో న్నారు వెధవలు. అప్పటికీ అతి కష్టం మీద ఎనభైవేలుదాకా ఇస్తామం న్నారాయన. అదీ చాలడంలేదే వాళ్ళకి. ఎప్పటికి కుదిరేనో?'' ుకుంది దిగులుగా.

''అమ్మా! టీవీలో వార్తలు సొస్తానే'' అని ఎదురింటికి వెళ్లింది అనుపమ.

''వార్తలంటుంది. చెత్త చెత్త సీరియల్స్ అన్నీ చూసొస్తుంది. ఆ జూ ుందమ్మా. నువ్వసలు పట్టించుకోవేం. వాళ్ళింటికి వెళ్ళడం ఏం బావుం ఆంటీ వాళ్లేం అనుకుంటారు చె ?'' అప్పుడే ట్యూషన్ నుంచి చ్చి పుస్తకాలు షెల్ఫ్‌లో పెడుతూ అ ాడు నిరంజన్.

''ఆ జ్ఞానం వాళ్ళ కుండాలిగానీ నేనెన్నిసా ర్లని చెప్పన్రా. ఆ డిగ్రీ పూర్తి చేయవే. అక్క లాగా ఏదన్నా ప్రయి వేటు ఉద్యోగం చూసుకో వచ్చని పోరుతున్నాను. దానికి లక్ష్యం ఉంటేనా? పెళ్లి చేయండి, హాయిగా కాపురం చేసు కుంటానంటోంది'' ఆవే దనగా అంది కమలమ్మ. తల్లిని ఇంకా బాధపెట్టడం ఇష్టంలేక ఆ టాపిక్ పొడిగించలేదు నిరంజన్.

అతనికీమధ్య రెండో అక్క అనుపమ పద్ధతేం నచ్చడంలేదు. ఆ ఎదురింటి కు ాడు ఎప్పుడూ తమ ఇంటివైపే చూస్తుండడం, ఇంకె రూ చూడడం లేదను కున్నప్పుడు, వాకిట్లో చిమ్ముతూ, ీళ్ళు చల్లేటప్పుడు,



ముగ్గు వేసేటప్పుడు అనుపమకేవో సైగలు చేయడం, ఇదేమో ముసిముసి నవ్వులు నవ్వుకోవడం, టీవీ వంకతో పదేపదే వాళ్ళింటికి వెళ్ళడం, గంటలు గంటలు కాలక్షేపం చేసి రావడం, అదేమంటే ''ఆంటీ వాళ్ళకి నేనంటే ఎంతో ఇష్టం. నేను వెళ్ళకపోతే వాళ్ళకి తోచదుట'' అని చెప్పడం. ఇదంతా చూస్తుంటే డిగ్రీ ఫస్టియర్ చదువుతున్న నిరంజన్‌ ట్టుగా వుంటోంది. చూసింది చూసినట్టు చెప్పడానికి ఇబ్బంది పడుతూ ''అస్తమానం నెపంతో వాళ్లింటికి వెళ్ళి కూర్చుంటే ఏం బావుంటుంది నాన్నా... వెళ్ళొద్దని చెప్పండి దానికి'' అంటాడు తండ్రితో.

## అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి

ఆఫీసులో చాకిరీకి అలసిపోయి నిస్సత్తువగా ఇంటికి చేరే రావుకు ఇంకెవ్వరితోనూ ఏం మాట్లాడానికి ఓపిక వుండదు. రోజున అందరూ బుద్ధిగా ఇంటిపట్టునే వుంటారు కనుక కంప్లైంట్ ఉండదు. ఒకవేళ భార్యో, కొడుకో ఏదన్నా చెప్ప ప్రయత్నించినా విని ఊరుకుంటాడుగానీ పెద్దగా స్పందించడు. నెలకో రెండుసార్లు పెళ్లిళ్ళ పేరిశాస్త్రితో వెళ్ళి ఏమన్నా సంబంధాలు చూసి వస్తుంటాడు ఆసక్తి లేకుండానే, తప్పదు కనుక.

★★★

''రూమ్ చిన్నదైనా నీట్‌గా వుంది. మీ అమ్మానాన్నకి తెలుసా నువ్వీ పేటలో ఇలా రూమ్ తీసుకున్నట్లు?'' మంచంమీద రిలాక్సవుతూ అంది సత్య.

''వాళ్ళకి తెలిస్తే నస పెట్టి చంపుతారు. నాకున్న ఈ కాస్త ఫ్రీడమ్ పోతుంది'' ఫాన్ స్విచ్ ఆన్‌చేసి ఆమెకు దగ్గరగా వచ్చి అన్నాడు.

''ఏయ్ దూరం... దూరం'' అంటూ అతన్ని వారిస్తూ ఆమె కూర్చుంది.

''ప్లీజ్ సత్యా! ఒక్కటంటే ఒక్క ముద్దు'' అంటూ ఆమెని బిగి కౌగిట బంధించి చెక్కిలిమీద గాఢంగా చుంబించాడు.

''ఊ'' గారంగా అంటూ వివశంగా చూసిందామె. ఆ చూపు అతని గుండెల్లో విరితూపై తాకింది. తమకంగా ఆమె ముఖబింబాన్ని పదే పదే చుంబించసాగాడు. గోముగా అభ్యంతరపెట్టడానికి ప్రయత్నిస్తూనే లొంగిపోతోందామె. అందిన అవకాశాన్ని జారవిడుచుకోలేదతను.

వయసు వచ్చిన తరువాత మొట్టమొదట కలిగిన వింతైన అనుభవాన్ని యుక్తాయుక్తాలు మరచి హాయిగా, మత్తుగా ఆస్వాదిస్తూ

దామె.

పావుగంట తరువాత లేచి సత్య చీర కట్టుకుంది. ఇంకా అలాగే నిర్లజ్జగా, న ంగా పడుకుని వున్న అతన్నోసారి చూసి ముఖం తిప్పుకుని "ఇక వెడదామా?" అంది.

"అప్పుడేనా డియర్" అంటూ అతను లే సత్యను అమాంతం పైకి లాక్కు ్నాడు. ఆమెకి మళ్ళీ ఆ అందమైన అనుభవం కావాల ంచి బలహీనంగా అతని వ ది.

అరగంటసేపు సాగిన ఆ క్రీడ ఎవరో తలుపు తట్టడంతో ఆగిపోయింది.

అతను లేచి డ్రెస్సయి ఆమెమీద పూర్తిగా ప్పటి కప్పి తలుపువారగా తెరి ు. పాలబ్బాయి ప్యాకెట్టిచ్చి వెళ్లాడు. "వీడా! ఎవరో అను కున్నాను" అంటూ తలుపు గడియపెట్టి వచ్చి ఆమెమీద వాలిపోయాడు.

★★★

"అనూ! నువ్వీ లంగా, ఓణీలో చాలా అం ంగా వుంటావ్. అప్పుడే ఎంత ద్దదానివై పోయినట్టు ఆ చీరలెందుకు కడతావ్? అప్పుడ ుడు..."

సోఫాలో కూర్చుని తదేకంగా టీవీ సీరియల్ చూస్తున్న అనుపమ తల తిప్పి సింది. ఎప్పుడు వచ్చాడో అతను తన దగ్గరగా నిలబడి ఫీ సిప్ చేస్తూ అంటున్నాడు.

"సారీ! నేను గమనించలేదు మీరెప్పుడు వ ారో. ఆంటీ పచారీ షాప్‌కి వెళ్ళా ఒక్క గంటలో వచ్చేస్తామన్నారు. అంకుల్ ఊరెళ్లారట రాత్రి పదవుతుందట వచ్చేసరికి. ఆంటీ మీకు చెప్పమన్నారు" తడబడుతూ గబగబా చె ంది అనుపమ.

మరింత దగ్గరగా వచ్చి లేవబోయిన ఆమెను భుజాలు పట్టి సోఫాలో కూర్చో తూ "ఐ లవ్ యూ అనూ" అన్నాడు ఆమె కనుదో ంలలోకి చూస్తూ.

"ఐ టూ లవ్ యూ" అంది అనుపమ సి తో మొహం చేతుల్లో కప్పుకుంటూ.

"మరి సిగ్గెందుకు రా ముందుకు" అంటూ ఆమెను చేయి పట్టి లాగి తన హృదయానికి హత్తుకున్నాడు. వంటిమీదవున్న లుంగీ జారిపోయింది.

"ఏయ్! ఏమిటిది" అంటున్న ఆమెను సోఫాలోకి జార్చి మీద పడ్డాడు. ఓణీని లాగి అవతల విసిరాడు. బలమైన అతని స్పర్శకి హతాశయై అంతలోనే తేరుకుని ఒక్క నెట్టు నెట్టిందతన్ని ఆమె.

అండర్‌వేర్‌తో నిలబడి పౌరుషంగా చూస్తున్న అతనితో "నువ్వు మగాడివైతే, నేను నీకు కావాలంటే మా నాన్న దగ్గరికి వచ్చి మాట్లాడు. అంతకుముందుగా మీ తల్లిదండ్రులను ఒప్పించు" ఓణీని పొందిగ్గా వేసుకుంటూ అంది అనుపమ రోషంగా.

"ఓ... పెళ్లి కావాలన్నమాట అమ్మాయిగారికి" లుంగీ చుట్టుకుంటూ వ్యంగ్యంగా అన్నాడు.

"అవును. నేను మర్యాదగల కుటుంబానికి చెందిన ఆడపిల్లని. బజారుదాన్ని కాదు దిగజారి ప్రవర్తించడానికి."

"అబ్బో మర్యాద. నీలాంటి వాళ్ళని చాలామందిని చూసాను. ముందిలాగే నీతి కబుర్లు చెప్తారు. ఏజ్ బారైపోతుంటే భరించలేక ఎవడికో తగులుకుంటారు. కావాలంటే నీ అక్కనడుగు చెప్తుంది. తనెంత గ్రంధసాంగురాలో. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్‌లే" అంటూ కన్ను గీటాడు.

చివాలున తలుపు తీసుకుని వెళ్లిపోయింది అనుపమ.

★★★

జరిగిందంతా సత్యకి చెప్పింది అనుపమ. తను కాలు జారిన విషయం చెప్పి కళ్లనీళ్ళు పెట్టుకుంది సత్య.

"ఏడవకక్కా. వాడి సంగతి నేను తేలుస్తాను" అంది అనుపమ సాలోచనగా.

"ఎలాగే! అతనింతటి లోఫర్ అని నాకు తెలియదు. నిజంగానే ప్రేమిస్తున్నాడనుకున్నాను. పెళ్లి చేసుకుంటానని కూడా నమ్మించాడు. ఇప్పుడీ సంగతి అమ్మానాన్నకి తెలిస్తే?"

"బాధపడకు. ఆంటీకి నేనంటే ఎంతో అభిమానం. ఆవిడకి అంతా చెప్తాను. ఆ ఎదురింటి కుర్రాడికి నీకు తాళి కట్టించకపోతే నా పేరు అనుపమేకాదు."

చెల్లెలి మాటలతో కాస్త ధైర్యం చిక్కింది సత్యకి.

★★★

వారం రోజుల్లో ఎదురింటి కుర్రాడి తిరుగుళ్ళన్నీ బందయ్యాయి. తండ్రితో రోజూ టైం ప్రకారం వెళ్లి వ్యాపార వ్యవహారాలు చూసుకుంటున్నాడు. మాఘమాసంలో ఆ ఇంటి కోడలైంది సత్య. అనుకోకుండా దగ్గరలోనే అంత మంచి సంబంధం కలిసి వచ్చినందుకు పరమానందభరితులయ్యారు సుబ్బారావు దంపతులు.

"ఇంత తొందరగా అతనిలో ఎట్లా వచ్చిందే ఈ మార్పు?" అని అడిగిన అక్కతో "అదంతా సస్పెన్స్. ఇప్పుడు చెప్పను" అంటూ దాటవేస్తూ వచ్చిన అనుపమ మూడునిద్రల తరువాత క్రొంగొత్త అందాలతో ముగ్ధ మనోహరంగా నడయాడుతూ తన దగ్గర చేరి అక్క ఆ విషయం గురించి పదేపదే అడుగుతుంటే చెప్పింది పకపకా నవ్వుతూ.

"ఏముందక్కా సింపుల్. 'మీ అబ్బాయి మలక్‌పేటలో రూమ్ తీసుకుని నాల్రోజులకో అమ్మాయితో ఖుషీ చేస్తున్నాడు. ఇప్పుడు సత్య అనే మీ ఎదురింటి అమ్మాయితో స్నేహం ప్రారంభించాడు. అతనికి ఎయిడ్స్ ఉందని అతని ఫ్రెండ్స్ అనుమానిస్తూ దూరంగా వుంటున్నారు. జాగ్రత్త. కాస్త కంట్రోల్‌లో పెట్టండి' అంటూ ఆకాశరామన్న ఉత్తరాలొచ్చాయి ఆంటీవాళ్ళకి. నాకు చూపించి తెగ భయపడిపోయిందావిడ. మన కుటుంబం అంటే ముందునుంచీ ఉన్న అభిమానంతో నిన్ను తన కోడల్ని చేసుకుంది. చెప్పినట్టు వినకుండా పిచ్చి వేషాలు వేస్తే ఆస్తిలో చిల్లిగవ్వ ఇవ్వకుండా బయటికి నెడతామని వార్నింగ్ ఇవ్వడంతో తల్లిదండ్రుల మాటకి కట్టుబడక తప్పలేదతనికి."

"ఆ ఉత్తరాలు నువ్వే కదూ రాసింది."

"ఇంకా అనుమానమెందుకు? నేనే. మోసాన్ని మోసంతోనే జయించాలి. లేకపోతే ఆ ఎదురింటి కుర్రాడు నీ మెళ్ళో ఆ మూడుముళ్ళు వేసేవాడేనా?"

"ఏయ్ తప్పు ... బావగారు..."

"ఓ సారీ... ఇప్పుడు బావగారు కదూ!" అంటూ గలగలా నవ్వేసింది అనుపమ.

కిటికీలోంచి అక్కలిద్దరి మాటలు వింటూ తృప్తిగా, ఆనందంగా ఫీలయ్యాడు నిరంజన్.

★





# ము...ము..ముద్దంటే చేదా?



ఇప్పటి వరకు సినిమాల్లో చిత్రించిన చుంబన దృశ్యాలలో ది బెస్ట్ ముద్దు దృశ్యాలేవో సర్వే నిర్వహించి వీటిని ఎన్నుకున్నారు. ఈ సర్వే లేటెస్టు సినిమాలకే పరిమితం.

మొదటి ది బెస్ట్ కిస్ 'స్ప్లిట్ వైడ్ ఓపెన్'లోని లైలారేస్-రాహుల్ బోస్ చుంబన దృశ్యం. నోటిలో నోరు పెట్టి ముద్దాడుతున్న పాసినేట్ కిస్ అది.

రెండవదిగా 'హే రామ్'లోని కమల్-రాణీ ముఖర్జీల చుంబన చిత్రం ఎన్నికయింది.

ఇక మూడవదిగా అమీర్-కరిష్మాల వైల్డ్, వాటర్ సోక్డ్ కిస్ (రాజాహిందుస్తానీ)ను సెలక్ట్ చేయగా-

నాలుగో బెస్ట్ కిస్‌గా 'హల్‌చల్'లోని అజయ్‌దేవ్‌గన్-కాజోల్‌లది ఎన్నికయింది.

-ఆదెళ్ళ